సర్కారు బడి.. సరికొత్త ఒరవడి

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలంటే పెచ్చులూడుతున్న పైకప్పులు, విరిగిన కిటికీలు, అధ్వానంగా ఉన్న గచ్చులూ దర్శనమిచ్చేవి. తాగునీరు, ప్రహరీ వంటి సౌకర్యాల మాటే లేదు. ఇదంతా గతం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ బడుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మనబడి నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. అత్యాధునిక సౌకర్యాలు కల్పించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. –వజ్రపుకొత్తూరు రూరల్


నువ్వలరేవు ప్రాథమిక పాఠశాల భవనం


టైల్స్‌తో మెరుస్తున్న దోకులపాడు పాఠశాల వరండా


దోకులపాడు ఆదర్శ పాఠశాలలో అధునాతన మరుగుదొడ్లు


నువ్వలరేవులో తాగునీటి కుళాయిలు


బెండి పాఠశాలలో చిన్నారుల కోసం బెంచీలు


పరిశుభ్రంగా ఉన్న నగరంపల్లి జెడ్పీహెచ్ స్కూల్ ఆవరణ


వజ్రపుకొత్తూరు జెడ్పీహెచ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన శుద్ధజలం ప్లాంట్

క్లుప్తంగా

29న మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు కమిషనర్ టి.నాగేంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులంతా హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ ఉంటుందని తెలిపారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ప్రముఖులు


సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్‌ను కలిసిన ఎంవీఐ

టెక్కలి: టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్‌ను టెక్కలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బి.హరి, ఎ.రాహుల్‌కుమార్, ఎన్.భీమారావు, బి.రాకేష్, ఎన్.సత్యరాజ్ తదితరులు సబ్ కలెక్టర్‌ను కలిసి సత్కరించారు. టెక్కలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కె.సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో సభ్యులంతా సబ్ కలెక్టర్‌ను కలిశారు.

తరగతి గదిలో అన్వయించాలి

టెక్కలి రూరల్: స్కూల్ కాంప్లెక్స్‌లో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో పాఠ్య బోధనలో అన్వయించాలని టెక్కలి ఎంఈఓ దాసుపురం చిన్నారావు ఉపాధ్యాయులకు సూచించారు. టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల్లో మంగళవారం నిర్వహించిన స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయుల ఆలోచనా విధానంలో మార్పులు రావాలన్నారు. సాంకేతికతపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో టెక్కలి, నందిగాం మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీలో జీసీడీఓ తనిఖీలు


మెనూ పరిశీలిస్తున్న జీసీడీఓ నీరజ

కవిటి: కొత్తపాలెంలోని కేజీబీవీ కేంద్రాన్ని గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నీరజ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మెనూ అమలుపై బాలికల్ని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం తమకు సరైన సేవలు అందించడం లేదని పలువురు బాలికలు జీసీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పొల్లాయి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

దివ్యాంగునికి ట్రైసైకిల్ పంపిణీ


శ్రీనివాసరావుకు ట్రై సైకిల్ అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: జగన్నాథపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొయ్య శ్రీనివాసరావుకు మంగళవారం ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మందాకిని ట్రై సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పాన్ని పాటిద్దాం


చెత్త సేకరణ బుట్టలు అందజేస్తున్న సర్పంచ్

టెక్కలి: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తద్వారా జగనన్న స్వచ్ఛ సంకల్పాన్ని పాటించాలని బొప్పాయిపురం పంచాయతీ సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి కోరారు. పంచాయతీ పరిధిలో మంగళవారం ప్రతి ఇంటికీ చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి సాయం


నగదు అందిస్తున్న విజయకుమార్, యువత

వజ్రపుకొత్తూరు: కొత్తపేట గ్రామానికి చెందిన మైలపల్లి దేవి క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో అదే గ్రామానికి చెందిన గుంటు విజయకుమార్, గ్రామ యువత మంగళవారం రూ.35 వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుంటు వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాలి


సమీక్షిస్తున్న టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్

కోటబొమ్మాళి: ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించినట్లు టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ అన్నారు. మంగళవారం కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. చిట్టివలస ఎల్‌సీ భూము, రామన్న చెరువులు, కోటబొమ్మాళి పెద్దచెరువుల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించిన ఫైళ్లను తక్షణమే తనకు అందజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆక్రమణలు తొలగించి తక్షణమే ఉపాధి పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, డీటీ ఆర్.మధు, ఆర్ఐలు శివరామకృష్ణ, పాగోటి హరి, జూనియర్ అసిస్టెంట్ భార్గవ, డీఐ పి.హరి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం


ఈఓకు విరాళం అందజేస్తున్న ఉష

కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి ఆలయంలో నిత్యాన్నదానానికి ఒడిశా ఖుర్దారోడ్డుకు చెందిన పూతి ఉష రూ.50 వేల విరాళాన్ని ఆలయ ఈఓ వి.రాధాకృష్ణకు మంగళవారం అందజేశారు. తన కుమారుడు పూతి రాజేష్ జ్ఞాపకార్థం ఈ మొత్తం అందించినట్లు దాత తెలిపారు.

అక్టోబర్ కల్లా టిడ్కో ఇళ్లు అందించాలి


టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: టిడ్కో ఇళ్లకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా వంటి సౌకర్యాలను కల్పించి అక్టోబర్ చివరికల్లా లబ్ధిదారులకు అందజేయాలని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కాంట్రాక్టర్‌కు సూచించారు. మంగళవారం ఏఎస్‌పేట వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్ల కోసం 144 మంది లబ్ధిదారులకు గాను 137 మంది రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని చెప్పారు. 430 చదరపు అడుగుల ఇళ్ల కోసం 48 మంది లబ్ధిదారులలో 21 మందికి బ్యాంక్ రుణాలు మంజూరైనట్లు మెప్మా సీఎంఎం జానకి రామారావు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, కాంట్రాక్టర్ జగన్, కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నేతలు సాలిన బాలాజీ, చాట్ల తిరుపతి, మెప్మా సీఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ ఎంపికలు


హైజంప్ చేస్తున్న క్రీడాకారుడు

టెక్కలి:

ఏపీ స్కూల్ గేమ్స్ పోటీల్లో భాగంగా మంగళవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్ ఎంపికలు ఉల్లాసంగా జరిగాయి. అండర్–14, 17 విభాగంలో బాల బాలికలు పాల్గొని క్రీడా ప్రతిభ కనబరిచారు. రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, డిస్కస్ త్రో, షార్ట్‌పుట్, త్రిపుల్ జంప్, జావెలిన్‌త్రో తదితర విభాగాల్లో సుమారు 290 మంది బాల బాలికలు పాల్గొన్నారు. క్రీడల ఇన్‌చార్జి బి.నారాయణరావు, ఎంఎస్‌ఓ కె.కె.రామిరెడ్డి, పీడీలు శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, వాసుదేవరావు, జనార్దన్, కె.రఘునాథరావు, రాజా, రమణ, ఆదిశేషు, సునీత, రమేష్, శైలజ, రీతిసోనా తదితరులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

కాశీబుగ్గ: కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ జి.ఆర్.రాధిక సిబ్బందికి సూచించారు. కాశీబుగ్గ పోలీసు సబ్ డివిజనల్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. నేరాల నమోదు, దర్యాప్తుపై ఆరా తీశారు. తనిఖీల్లో డీఎస్పీ ఎం.నాగేశ్వరరెడ్డి, కాశీబుగ్గ రూరల్ సీఐ జి.శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ


మిషన్లు అందజేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: నిరుపేదలు, ఒంటరి మహిళలకు జీవనోపాధిని కల్పించేందుకు రోటరీ క్లబ్ కృషి చేస్తుందని డీజీఈ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. స్వేచ్ఛావతినగర్‌లోని రోటరీ ఫంక్షన్ హాల్‌లో క్లబ్ అధ్యక్షుడు ఎస్.రోహిత్ ఆధ్వర్యంలో మంగళవారం 53 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ రోటరీక్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పైడిశెట్టి దినేష్, ప్రాజెక్టు చైర్మన్ కల్యాణ్ చక్రవర్తి, రోటరీ కార్యదర్శి రాజ్‌కుమార్, రొటేరియన్లు త్రినాథరెడ్డి, డి.కృష్ణమూర్తిరెడ్డి, కె.రామారావు, బి.షణ్ముఖ్, వి.సురేష్, ఎం.నవీన్, ఎం.జి.రామన్, రామకోటి, గోపాల్, మోహన్ వెంకటేష్, నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నాగు మాస్టారు మృతికి సంతాపం


సంతాపం తెలియజేస్తున్న కళాకారులు

పలాస:

బొడ్డపాడు గ్రామానికి చెందిన జానపద నృత్య శిఖరం పోతనపల్లి నాగు మాస్టారుకు మంగళవారం పలువురు సంతాపం తెలియజేశారు. ఇటీవల నాగు మాస్టారు మృతిచెందిన సంగతి తెలిసిందే. జైభీమ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పత్తిరి తాతారావు ఇటీవల తనకు హైదరాబాదులో వచ్చిన జానపద నృత్య అవార్డును నాగుకు అంకితం చేశారు. కార్యక్రమంలో పత్తిరి తాతారావు, జైభీమ్ యువజన సంఘం అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, బొడ్డు దుష్యంతు, సుధాకర్, పోతనపల్లి గణపతి, బుడత బాలరాజు, గర్తం తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు సామాజిక స్పృహ అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

టెక్కలి: యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ టి.నాగేషు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీఓ బి.బలరాం, ఎన్‌సీసీ అధికారి టి.మురళీమోహన్, విద్యార్థులకు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరావుదొర జన్మదిన వేడుకలు


వెంకటరావుదొరను సత్కరిస్తున్న అభిమానులు, నాయకులు

కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు:

బెండి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, జిల్లా ప్రణాళికా బోర్డు మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావు దొర 70వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గలోని స్వగృహం వద్ద నిర్వహించిన వేడుకల్లో నియోజకవర్గం నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ బళ్ల గిరిబాబు, ఉంగ సాయికృష్ణ, పైల చిట్టి, పి.వి.సతీష్, సనపల సింహాచలం, తమ్మినాన శాంతారావు, బల్లయ్య, శిష్టు గోపి, డాక్టర్ మోహనరావు, డాక్టర్ పవన్, బట్టుపాడు, మహాదేవుపురం, బెండి గ్రామస్తులు పాల్గొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం బెండి, మహదేవిపురం, బట్టుపాడు గ్రామాల్లో వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు ఆధ్వర్యంలో అభిమానులు పుష్ప గుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ టి.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


జోగుల యమున


లావేటి రోషిణి

మందస: వారికి పేద, సామాన్య కుటుంబాలు. అయినా పట్టుదలతో చదివి మెడిసిన్‌సీటు సంపాదించారు. మందస మండలం చిన్నబరంపురం గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన జోగుల యమున డాక్టర్ కావాలన్న లక్ష్యంతోనే ఎంతో శ్రమించింది. తల్లిదండ్రులు హరికృష్ణ, శకుంతల ప్రోత్సాహంతో విశాఖపట్నంలోని వైద్య కళాశాలలో సీటు సాధించింది. అదే విధంగా, మందస పట్టణానికి చెందిన బీసీకి చెందిన లావేటి సోమేశ్వరరావు, రోహిణిల దంపతులు ఉపాధి కోసం హైదరాబాదుకు వెళ్లారు. వీరి కుమార్తె రోషిణి తెలంగాణలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. వీరిని స్థానికులు అభినందించారు.

త్యాగధనులను స్మరించుకుందాం


మాణిక్యపురంలో స్వాతంత్ర సమరయోధులు, ఆర్మీ అధికారుల కుటుంబసభ్యుల్ని సత్కరిస్తున్న దృశ్యం


కొత్తపాలెంలో చైతన్యర్యాలీ నిర్వహిస్తున్న కేజీబీవీ బాలికలు

కవిటి: స్వాతంత్ర సంగ్రామంలో విశేష సేవలందించిన త్యాగధనులతో పాటు సైనికుల త్యాగాలు నిరుపమానమని పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్ సాహూ అన్నారు. మంగళవారం కొత్తపాలెం కేజీబీవీ పాఠశాల, మాణిక్యపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మేరీ దేశ్ మేరీ మట్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంతోష్ సాహూ బృందావన్ దొళాయి, పి.శ్రీనివాస్, హెచ్ఎం సుమలత తదితరులు పాల్గొన్నారు.

జైజై గణేశా.. జయములివ్వు గణేశా!

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాటలు పోటాపోటీగా సాగుతున్నాయి. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఆనందోత్సాహాల నడుమ నిమజ్జన కార్యక్రమాలు చేపడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


టెక్కలి రూరల్: మూలపేటలో రూ.50 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న ఆటో డ్రైవర్ జీరు గజేంద్ర


కంచిలి: కుత్తుమలో రూ.50,500కు లడ్డూ దక్కించుకున్న గొరకల దాశరథి, జ్ఞానవతి దంపతులు


కాశీబుగ్గ: 31వ వార్డులో రూ.23 వేలకు లడ్డూ దక్కించుకున్న పాతాళ చినబాబు


కాశీబుగ్గ: లేబరుకాలనీలో అన్నదానంలో పాల్గొన్న మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి


వజ్రపుకొత్తూరు రూరల్:పల్లిసారథిలో దీపారాధన


ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరులో సామూహిక కుంకుమ పూజలు

నేడు జగనన్నకు చెబుదాం

ఇచ్ఛాపురం రూరల్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30కు జరగబోయే కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ హాజరవుతారని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.